శ్రీ

## ప్రార్థన

(1) నీపాదపద్మములు నిరతము గొలిచెద నెనరున బ్రోవవే॥ నీ॥
ఓసరస్వతి నిగమవిహారిణి నిఖిలజగములను నేలెడు జననీ॥ నీ॥
శ్రీ తెనాలిపుర నాట్యసభేశ్వరి నీదుకొమరులకు శుభములు జయములు
సకలసంపదల సదయ నొసగవే॥ నీపాద॥

## విప్రనారాయణ

(2) ఆర్తత్రాణపరా రంగా।
అనవరతాశ్రితరక్షణ దీక్షా। కాపాడగ నను రావా॥ ఆర్త॥
లోకాతీత జగన్నుతలీలా। అజ్ఞానిని నను బ్రోవగరావా॥ ఆర్త॥

## విప్రనారాయణుడు — కృష్ణదాసు

(3) దేవా నాదు హృది జొచ్చితివా, ఓహో దేవా।
మదిలో నాకు వినవయ్యె నీపావనముల ధ్వని। దేవా, దేవా॥ దేవా॥
దేవా నీవు ఈమాల సారెసారె కర్ధరాత్రి చీకటిలో వేసిపోకుమా॥ దేవా
ఈ దినావశేషమున వచ్చితివి ఓహో దేవా।
నాదుహృదిని కాన్కనిత్తు ప్రీతితో గొనుము దేవా।
నీపై విరిమాల త్రోవవెంట వీడకుమ
హేరంగ, హేరంగ గైకొను నిజమాలతోడ
ధూళినుండి పైకిదీసి। దేవా, దేవా, దేవా॥ దేవా॥

## రంగప్ప

(4) ముద్దులు పెట్టుకొంటాక
ఓ పెండ్లము నాపెండ్లము ముద్దుపెండ్లము॥ ముద్దు॥
పెండ్లిజేసుకుంటాను పెండ్లాన్ని తెస్తాను
పెండ్లాంతో సరసమాడ్తాక॥ ముద్దు॥

## మధురవాణి—దేవదేవి

(5) మధు– నాథు కౌగలించునోకో నాదు బాహులత।
నాదు మదిలోని వాంఛ యేరు గననగునా॥ నాథు॥
కోర్కెలెల్ల తాండవించె ప్రేమతాప భరమున।
ఇద్దరము ప్రీతితోడ కూడియుండు టెన్నడో॥ నాథు॥
దేవ– లతాడోలికలందు జేరి ఊగుటెప్పుడో నాథుతోడ।
సార్థకంబు జేసికొందు నెట్లు యౌవనంబు॥ నాథు॥

మాట్లాడి, అతడు దరిద్రుడని తెలుసుకొని, వెళ్లగొడుతుంది. అత విచారముతో వెళ్లిపోయి దేవదేవికొరకు పరితపిస్తూ ఉంటాడు. జరిగి సంగతి తెలుసుకొని, మిక్కిలి దుఃఖించి, దేవదేవి విప్రునికడ పోబోతుంది. తల్లి పోనివ్వదు.

విష్ణు, విప్రుని వ్యామోహము తొలగించుటకై వైకుంఠమునుం శ్రీరంగక్షేత్రమున కవతరించి, రంగాలయములోని బంగరుగిన్నెను తీ కొని, వనమాలిరూపముతో దేవ దేవి గృహమునకు వెళ్లి, విప్రరూపముతో విటకంటకి కిస్తాడు. విటకంటకి దురుద్దేశ్యముతో విప్రుని చంద్రగదిలో కూర్చుండబెట్టి, దేవదేవిని పిలుచు నెపమున బయటకువచ్చి తాళమ వేస్తుంది. గిన్నెపోయిన సంగతి తెలిసి, దొంగను పట్టుకొనుటకు జియ్యర కొత్వాలును ఆజ్ఞాపిస్తాడు. కొత్వాలు గిన్నె ఆచోకీ తెలిపినవారికి వెయ్యిరూపాయలు బహుమానమని చాటింపు చేయిస్తూ పురమువెంట బయలుదేరుతాడు. త్రోవలో సొన్నారి వచ్చి గిన్నె దేవదేవి యింటిలో ఉన్నదని రహస్యముగా చెప్పి వెళ్లిపోతాడు. కొత్వాలు భటులతో దేవదేవి యింటిలో ప్రవేశిస్తాడు. గిన్నె దొరుకుతుంది. గిన్నె సంగతి నిజము చెప్పమని కొత్వాలు అందరిని బెదిరిస్తాడు. చంద్ర గిన్నెన విప్రనారాయణుడు యిచ్చినాడని, అతడిచటనే ఉన్నాడని చెప్పుచు గదితలుపు తీస్తుంది. గదిలో విప్రుడు కనబడడు. అంతా ఆశ్చర్యపడ తారు. విప్రనారాయణుడు యేమైనాడు; దేవదేవి స్థితియేమిటి???

### విప్రనారాయణుడు

(6) రంగనాథప్రభో రావగదేలా । పిలచిపిలచి నే సలసితిన్॥ రం॥
భక్తపాపదూర ముక్తిఫలాధార । పాహిపాహి మాం సంరక్ష॥ రం॥
సర్వమంగళకర సర్వకామ్యవర । సచ్చిదానంద గోవింద॥ రం॥

### మధురవాణి

(7) హరిహరి యెంతమాట, యిటులాడితి వే తరలాయతాక్షి, కా
పురుషుల బల్కిన ట్లఖిలభోగములన్ విడనాడి, సత్క్రియా
విరతిని బ్రహ్మచర్యపరజీవ మహనీయ తపోమహత్వమున్
బొరసినయట్టి యిట్టి మునిపుంగవు భావ మెఱుంగవేమియున్॥

### దేవదేవి

(8) స్మరశాస్త్రంబు పఠింపజేతు జలజాక్షుధ్యానమున్ మాన్పి, మ
చ్చరణాలక్తము రంగనామములతో సాంగత్య మొందింతు, వా
విరి మచ్చర్వితవీటి సేవనమున నుచ్ఛిష్టపూరగా జేతు, వే
సరి నేనోడితి నేని జేసెదను నా జన్మంబు నీదాస్యమున్॥

### వనమాలి

(9) రతిసుఖసారే గతమభిసారే మదనమనోహరవేషం ।
నకురు నితంబిని గమనవిలంబన మనుసర తం హృదయేశం॥
ధీరసమీరే యమునాతీరే వసతి వనే వనమాలీ ।
పీనపయోధరపరిసరమర్దన చంచలకరయుగశాలీ॥
నామసమేతం కృతసంకేతం వాదయతే మృదువేణుం ।
బహుమనుతే తను తే తనుసంగత పవనచలితమపి రేణుం॥
ముఖరమధీరం త్యజ మంజీరం రిపుమివ కేలిషులోలం ।
చల సఖి కుంజం సతిమిరపుంజం శీలయ నీలనిచోళం॥

### దేవదేవి

(10) స్వామీ యేమని విన్నవింతు నతికష్టంబైన నా జన్మ మీ
భూమి న్నేపడినట్టి పాట్లు శునకంబుల్ సూకరంబుల్ సహా
గా మున్పడ్డది లేదు, మీరనగ సాక్షాద్రంగనాథుండు, తో
డ్తో మీపాద సపర్య జేసి తరియింతున్ నా భవాంభోనిధిన్॥

### శ్రీవిలాసుడు

(11) కాకులు రావిపండ్లు దిని జేర శిలామయదేవమందిరా
నీకములందు రావులు జనించును; సజ్జనచిత్తవృత్తి య
వ్యాకులలీల రాతిగుడివంటిది, లోకములోన వేశ్యలన్
గాకులవంటివార లటుగాన బ్రమాదము జేరనిచ్చనే॥

### విప్రనారాయణుడు

(12) రూపమున గుంటి కాదు, కురూపి కాదు
వారసతినైన గడించు నీ వయసునందు
దేశమున భిక్ష మెత్తుకో దీని కేల
మనసు గట్టివిరక్తి జెందినది గాక!



మహాదేవ ★ దేవదేవి



విప్రనారాయణ ★ కారాగృహము



విప్రనారాయణ



దేవదేవి



విప్రనారాయణ ★ దేవదేవి



మధురవాణి ★ దేవదేవి

## వనమాలి-విప్రనారాయణుడు-దేవదేవి

(13) వన-ప్రేమమె ధర్మము, ప్రేమమె కర్మము, ప్రేమమె ఈశ్వరచింత।
ప్రేమామృతమున స్నానమొనర్చెద, ప్రేమమె నా శృంగారంబు॥
విప్ర-ప్రేమమె సఖుడు, ప్రేమమె బంధువు, ప్రేమమె సుఖసారంబు।
ప్రేమతోడనే గడపెద జీవిక ప్రేమమె ప్రాణాధారంబు॥
దేవ-ప్రేమనగరమున గట్టెద గృహముగ సంసారంబును త్యజియించి।
వన-ప్రేమమె ద్వారము ప్రేమ ప్రాంగణము ప్రేమమె యుద్యానంబు॥

## దేవదేవి

(14) ఏ నవరసగీతికలను పాడునో నా మృదువీణ।
ధ్వనియించెడి నా హృది నేడు నిఖిలహృదంతరములతో॥ ఏ॥
తరుణుం డెవడో కో వచ్చెగ కదలెడి పయిట చెరగు చెంతగ।
వనములు నృత్యము చేయగ పొంగుచు నానందముతోడగ॥ ఏ॥
గీతికలాకాశమునందున్ కలనాట్యంబులు జేయగ।
పల్లవములు పడిలేకన్ అశ్రుతతాలము మ్రోసెన్।
ఏపదస్పర్శనవాంఛన్ పక్షులు ధ్యానము కిచ్చెన్।
సమీరము నూననుగంధోన్మత్తత నేమరియించున్॥ ఏ॥

## వనమాలి

(15) ఆహాహ, ఆ పిల్ల ! ఎవ్వతె వోహో
బంగారు పసిమి తళుకు తరుణి, స్నానము చేసెడి కంటే॥ ఆ॥
నితంబతటము దాటుచు బర్వెడి నిడుద చికురరాశి
ఆహా నిడుదచికురరాశి।
అంధతమంబున్ చంద్రకళంకమున్ శరణుజొచ్చెడి కంటే।
ఆహా-నీలిరంగు చీర పిండెడి పిండెడి నాదు హృదయముతో।
నాటినుండి నాదుమది సంచలించె మదనతాపముతో॥ఆహాహ॥

## రంగవ్వ-చంద్ర

(16) చంద్ర-చాల్ ఛిఛి సిగ్గులేదా నీకు చాలుపో
బొంకులేలా టక్కుజేసి నమ్మించనేర్తువు మోసగాడ॥ చాల్॥
రంగ-ముద్దులాడి నమ్మకుంటె ఒట్టుసుమీ నీమీద
నీవు నా యింటిలోన తొంగిచూచే చందమామవు॥
చంద్ర-మాయలు నాకు తెలుసుపో మారిపోయినావు పూర్తిగా
కనబడి నెలలాయె యిచ్చకాలు మానుమింక॥
రంగ-కల్లనే నాడితేను నరకము కేగువాడ
చంద్ర-చాల్ చాల్ మాటల్-ఛిఛి అపు-నే వినలేను
రంగ / చంద్ర } కోపమేల చంద్రవంక కలసి మెలసి పోదము॥

దేవదేవి

(17) గతించెగా యౌవనభాగ్యము, ఏవిధి తాళుదున్, కటకట॥ గ॥
విఫలమాయెనుగదా । జననఫలము సాధువియోగమున॥ గతిం॥

విప్రనారాయణుడు

(18) గతియేమున్నది నాకు నీ చరణకైంకర్యంబు లేకున్న, నీ
సుతుడజ్ఞుండని పేదవాని జనకా సోత్సంగమున్ జేర్పకో
నతలోకావనదీక్ష నైపుగదవే నాదోసముల్ నీ దయా
మృతమున్ జిప్పిలి మత్ప్రపత్తి గొనవే శ్రీరంగనాథప్రభో!

వనమాలి-శ్రీవిలాసుడు- విప్రనారాయణుడు- దేవదేవి

(19) వన-, శ్రీవి- } ఓరే మూఢా! ఇక నీ వొక్కడవె ధృతితోడ ।
మాయాబాధ్యత్రోసివైచి చనవోయి భీతిలేక॥ ఓరే॥
విప్ర- వాసనలను త్రెంచివైచి, త్రెంచివైచి మోహాలతల
చిత్తజయమనే పతాక శిరసున ధరియించవోయి॥ ఓరే॥
వన, శ్రీవి } చిత్తశాలివై శుద్ధివైచి క్షేమకాలమంతనీవు
విప్ర- ప్రేమతోడ నీదు రంగనాథు, రంగనాథు । నీదు రంగనాథు నిద్రపడలి
దేవ- ప్రేమతోడ బంధించవోయ్, ప్రేమపూజ చేయవోయి
ప్రేమసఖుల నుత్సవముగ॥ ఓరే॥

దేవదేవి

(20) దడదడమని హృదయము
దినము నిశియు కొట్టుకొనెడి శాంతియెట్లు కల్గునోకో॥ దడ॥
రాతిరిలె గడచిపోయె మండెడి కన్నులు ప్రభాతమున,
మాటలాడుమో హృదయనివాసి మధురమధుర- మధురమధురమ్ముగ॥ దడ॥

విప్రనారాయణ

(21) ఏప్రయాసపడి తోటకేతెంచు నందాక
పనిచేయుదా ప్రయాసపడనుబోదు ।
నే చేత పని పట్టితే చూచి ముందుగా

తానందుకొను నొడల్ దాచుకొనదు ।
నే మేలుకొనకముందే మేలుకొని దేహ
శుద్ధియై తిరుమాళ్గ శుద్ధి చేయు ।
నే నిద్రపోవుదాకా నిద్రపోవ దే
పని చెప్పునోయని పాయకుండు ।
విరతి గంపంత బలగమున్ విడచివచ్చి
తోటపనిపాటు కొడిగి తాతోటిపాటు
గాసిపడుచుండె పాపమీ దాసురాలు
ఎటులపొమ్మందు మోమోటమింతలేక॥

దేవదేవి-విప్రనారాయణుడు

(22) దేవ-భరింప భరింప ప్రియ నిశ్చయము భరింప॥
జీవనదాతృడు ప్రాణప్రియుడు । కాంతా మదనుడు లేక॥ భరింప॥
విప్ర-ప్రాణసఖియే జీవనసుధయిక । అమృతసేవన మేలా నాకు ।
ప్రేమరాజ్యమున సఖియే గలుగ
విప్ర- } సఖియే నాకంతా॥ భరింప॥
దేవ- }

జలసా పాట

(23) రంగుపిల్ల వేయకుమ పదను చూపు బాణముల్ బాణముల్
ఓహో ముద్దుపిల్ల, ఆహా షోకుపిల్ల॥ రంగు॥
తగులకుండగా నేనెంతగా
ఒదిగి ఒదిగి దాగుచున్న గ్రుచ్చుకొనెడి మది॥ రంగు॥

దేవదేవి

(24) నాథ నీపదముల కర్పణజేసెద
ప్రీతితో గైకొను ప్రణయకుసుమమును॥ నాథ॥

సంకీర్తనము

(25) శ్రీహరి కరుణాసాగర దీనుల బ్రోవంగ భారంబింతయు నీదే ॥శ్రీ॥
భవహరా, నినుసేవింపక కలదే। మార్గంబుగ సంసారాంబుధిదాటగ ॥శ్రీ॥

విప్రనారాయణుడు

(26) ప్రేమకు ఫలితమిట్లు గలుగునే ॥ప్రే॥
విరిసికనుల నింపనాయె బాష్పముల్ ॥ప్రే॥
ముద్దుప్రావని ముట్టబోవగా ముందు లేదనుండి దాపరించెనకటా ॥ప్రే॥
నేనన్న నీవెంతో ప్రాణముల్ ప్రాణముల్ వీడెదవని
ప్రేలిచెనహో నామది ప్రేమానలంబు
దుఃఖోపలమున దోసగువాసిన హేమమహా నా ప్రేమనెవరు
ప్రణయసఖికి తెలియబరచెదరో ॥ప్రేమ॥

విప్రనారాయణము

(27) కరములు నీపాదకైంకర్యమును మాని
లలితాంగి కౌగిలింతలకు చెనగె
కనులు నీదివ్యవిగ్రహావీక్షణము మాని
సుదతి సౌందర్యంబు చూడదివిరె
శ్రవణముల్ నీకథాశ్రవణంబు మాని కో
కిలవాణి మంజుభాషలకు మరిసె
రసన నీ నామకీర్తన సక్తతనుమాని
బింబోష్ఠి యధరామృతంబు గోరె
మూఢుడను, తప్పుజేసితి మోహవశత
బుద్ధివచ్చెను మన్నింపు పుత్రునింక
నిందమోయంగజాల నిర్వేడజాల
రంగ, శ్రీరంగనాథ బ్రోవంగరావె॥

దేవదేవి

(28) కరుణింపంగదవయ్య విప్రుపయినన్ గాసంత దోసంబు లే
దరయన్ లేక మహాపచారము మహాత్మా యేన గావించి, దు
స్తరమౌ పాపము గట్టికొంటి యతినీచాత్మన్ నన్ను శిక్షించి, మీ
చరణంబుం బెడ వైష్ణవోత్తముని సచ్ఛారిత్రు పీడంగదే॥

మంగళము

(29) కరుణామృతస్యందివిలోకన పాహిమాం, రంగ, రంగ।
శరణాగత దీనశరణ్యా త్రాహిమాం, రంగ, రంగ॥
సకలాంతరాత్మక సౌభాగ్యసంధాత
సకలార్థదాయక నమస్తే నమస్తే ॥కరుణా॥
శ్రీవత్సలాంఛితవక్ష శ్రితజనపరిరక్షణదీక్ష।
దరహాసాలంకృతవదన సురగణాసంసేవితచరణ
గళసంవలిత శ్రీకర జయ జయ జయ జయ జయ మంగళకర ॥కరు॥

# நடிகர்கள்

| | |
|---|---|
| விப்ராநாராயண | ... கஸ்தூரி வெங்கட நரசிம்ஹராவ் |
| தேவதேவி | ... மிஸ் காஞ்சனமாலா |
| மதுரவாணி | ... ,, ரமணிமணி |
| சந்திரா | ... ,, ஸர்லா |
| விடாகண்டகி | ... ,, மஸ்தான் |
| புஷ்பா | ... ,, அன்னபூர்ண |
| லக்ஷ்மி | ... ,, மீரா |
| ஸ்ரிவிலாசா (சிஷ்யன்) | ... Mr. வெங்கடசுப்பையா |
| ரங்கப்பா | ... ,, K. வெங்கடகிருஷ்ணய்யா |
| மஹாதேவன் | ... ,, C. சுந்தாராமையா |
| ஜம்புசெட்டி | ... ,, K. C. K. லிங்கம் |
| பத்மநாபன் | ... ,, G. P. சர்மா |
| வனமாலி | ... ,, ராமபிர்மம் |

## விப்ராநாருயணர் கதைச்சுருக்கம்

மாலைக்காலம் நெருங்கியது. அது மிகவும் மனம் கவரும் மாலைக்காலம். அச்சமயம் கதிரவனின் கிரணங்கள் திவ்யக்ஷேத்திரமாம் திருவரங்கத்தில் திருப்பள்ளிக்கொண்டிருக்கும் ஸ்ரீரங்கநாதருடைய திருக்கோயில் கோபுரங் களின்மீது வீசி ஓர் தேஜோமயமான ஜோதியை அளித்துக்கொண்டிருந் தன. மந்தமாருதம் மலர்மணம் நிரம்பி ஜில்லென எங்கும் பரிமளிக்கச் செய்தன. உலகவிசாரமும் கவலையுமற்ற மாந்தர்களின் களிப்புற்ற நகைப் பானது, வயல்களிலிருந்தும் புலங்களினிலிருந்தும் வீடுதிரும்பும் கால்நடை களின் சப்தங்களை யொத்திருந்தன. ஆனாலும் சீக்கிரம் நிச்சப்தம் குடி கொள்ளலாயிற்று. சூரியனும் அஸ்தமித்துக்கொண்டிருந்தான். உலகத்தை ஓர் வகையான அமைதி குடிகொண்டது அச்சமயம் ஓர் அபூர்வ கானம் மிக்க ஆனந்தமாக கிளம்பியது.

ஆம்! அது பரமாத்மாவானவரும் பரமபக்தருமான ஸ்ரீ விப்ராநாருயணர் திருவரங்கத்தின் கோயிலுக்கு செல்லும் சமயம் செய்த பக்திவாய்ந்த கானம், அது மிக்க புனிதமான கானம். உள்ளும்புறமும் ஒருங்குபெற்று சாக்ஷாத் ஸ்ரீரங்கநாதனின் பேரிலுள்ள அத்தியந்த பக்திபாவசத்தால் வெள்ளமாய் பெருகும் ஆநந்தகான வெள்ளம். அப்பேர்ப்பட்ட திவ்யகானம் உலக மாந்தர்களிடையே ஓர் மட்டற்ற அமைதியை, பூமிதேவிதான் தன் மாந்தர்களுக்கு கட்டளையிட்டாளோ என ஐயுறுமாறு உண்டுபண்ணிற்று. திருக்கோயில் மணிகள் ஒருமுறையாக ஒலித்தன ஸ்ரீரங்கநாதனும் தன் பக் தனின் பரவசப்பாடல்களுக்காகவே அவைகளை கட்டுப்படுத்தினதுபோல் தோன்றிற்று.

பக்தர் விப்ரநாராயணர் கோயிலுட் புகுகிறார். அவர் தன்னுடை ஆன்மாவையே கடவுளுக்கு அர்ப்பணம் செய்திருந்தமையால் அவர் விசேஷ காணிக்கைகள் ஒன்றும் கொண்டுவரவில்லை ஆயினும் புனிதமான தன் கையாலேயே, கொய்தும் தொடுத்ததுமான திவ்ய புஷ்பமாலைகளை திரு வரங்கரின் பாதங்களுக்கு அர்ப்பணம்செய்தார். அவருடைய அத்தியந்த பக்தியும் அவருடைய திவ்யதேஜஸும் கண்டோர் மனம் கவரச்செய்தது. ஆகவே அவ்வூர் தேவதாசிகுலத்தைச்சேர்ந்த தேவதேவி என்னும் எழில் வாய்ந்த விலைமாதின் உள்ளத்தைக் கொள்ளைகொண்டதில் சிறிதும் ஆச்சரிய மில்லை

நிற்க! தேவதேவி விடாகண்டகி என்னும் விலைமாதின் மகள். அவ ளுக்கு மதுரவாணி என்றொரு தங்கையும் உண்டு இருவர்களையும்கொண்டு கண்யபுருஷர்களின் பொருள்களைப் பறிக்கும் தொழிலில் ஈடுபட்டிருந்தாள். விடாகண்டகி பணக்காரர்களைப் பரிவுடன் வரவேற்பதும் பணமற்றவரை விரட்டியடிப்பதுமே தன் தொழிலாக வைத்துவந்தாள்.

தேவதேவி எவ்வாறாயினும் பரமபக்தரான விப்ரநாராயணரை தன் வசப்படுத்த எண்ணினாள். மகாதேவன் என்னும் ஒரு பணக்காரனைத் தன் தாய் அவளுக்காக தேர்ந்தெடுத்தும் அவள்மனம் அவன்மீது நாடவில்லை. விப்ரநாராயணரை வசப்படுத்தத் தன் சகோதரியுடன் அவர்முன் வந்தாள். ஆயினும் பக்தர் அவளைச்சிறிதும் பொருட்படுத்தவில்லை. ஆகவே தேவ தேவியின் கர்வம் குன்றிற்று. தன் முயற்சி பலியாது என்று அறிந்து அதற்குகந்தவாறு சூழ்ச்சிசெய்யலானாள். அதன்படி ஒருபக்தை வேடம் பூண்டு அவர் பாதங்களில் வீழ்ந்தாள். தன்னை ஒரு சிஷ்யையாக அங்கீக ரிக்கும்படி வேண்டினாள்.

விப்ரநாராயணர் தன் சிஷ்யனான ஸ்ரீவிலாசன் எவ்வளவு தடுத்தும் அவளை அங்கீகரித்தார். அதுமுதல் தேவதேவி அவருடைய ஆச்சிரமத்தி லுள்ள அரும்பணிகளை செய்துவந்தாள்.

நாளடைவில் தேவதேவி தன்னுடைய காமபாசக்கயிறுகளை அவர்மீது வீசிவந்தாள். அவளுடைய தோழியான சந்திராவும் தோட்டக்காரனை ரங்கப்பனை காதலித்துவந்தாள்.

மகாதேவனோ தேவதேவி தனக்கு கிட்டாததால் மிகவும் சீற்ற மடைந்து தன்னுடைய கூட்டாளிகளுடைய சகாயத்தால் விப்ரநாராயண ரைப்பற்றி பல அவதூறுகளைக் கிளப்பினான். அதனால் விப்ரநாராயணர் கோவிலுட்செல்ல அனுமதியளிக்கவில்லை. ஆயினும் அவர் சிறிதும் கவலை யடையாமல் அதை கடவுளின் கட்டளையே என்று எண்ணினார்.

தேவதேவியோ தன் தாயார், சகோதரி, முதலியவர்களின் வார்த்தை களைப் பொருட்படுத்தாமல் விப்ரநாராயணரை தன்வசப்படுத்துவதிலேயே கண்ணாக இருந்துவந்தாள். இப்படியிருக்கும் சமயம் ஓர்நாளிரவு சண்ட மாருதம் பலமாக அடித்து மழை சோவெனக் கொட்டியது. அச்சமயம்

தேவதேவி மிகவும் பரிதமான நிலைமையில் நினைந்து தன் கஷ்டத்தை ஒரு பாடலாகப்பாடவே விப்ரநாராயணர் மனமிரங்கி அவளை தேற்றினார். அவர் கரங்கள் அவளைத்தீண்டவே அவர் மன்மதனுடைய கணைகளுக்கு இரையானார். நாளடைவில் தேவதேவியின் அடிமையானார்.

மகாதேவன் மிக்க ஆத்திரமடைந்து விப்ரநாராயணரை கொலைசெய்ய முயற்சித்தான். ஆயினும் அது பலிக்கவில்லை. விப்ரநாராயணரோ கடவுளின் மகிமையை விளக்க ஒரு இறந்த குழந்தையை பிழைப்பித்து காட்டினார்.

ஒருநாள் விப்ரநாராயணர் தேவதேவி வீட்டை அடையும்படி நேர்ந்தது. அச்சமயம் விடாகண்டகி தன் மகளின் மனதை கவர்ந்தவர் ஓர் ஓட்டாண்டி என்றறிந்து அவரைக் கண்டபடி ஏசி வெளியேற்றினாள். ஆயினும் விப்ரநாராயணர் தேவதேவியைக்குறித்து வருந்தினார். தேவதேவியும் ஓர் அறையில் தனிமையாக வைக்கப்பட்டு விப்ரநாராயணரை அடையவொட்டாமல் தடுக்கப்பட்டாள். ஆயினும் ஸ்ரீ ரங்கநாதர் புஷ்பத்தோட்டக்காரனாக வந்து திருக்கோயிலிலுள்ள பொற்கப்பரையை விடாகண்டகியிடம் விப்ரநாராயணர்போல் தோன்றி கொடுத்து மறைந்தார்.

கோயிலில் நடந்த திருட்டு வெளிப்படுகிறது. விப்ரநாராயணரின் கதியென்ன ஆயிற்று? விப்ரநாராயணர் வேடத்தில்தோன்றிய ரங்கநாதர் எங்குற்றார்? தேவதேவி கதியென்ன? என்பவைகளை வெள்ளித்திரையில் கண்டு மகிழுங்கள்.